# జీవ జాతులు.. పునరావాసానికి బాటలు

**దేశవ్యాప్తంగా మైదానాలు, పీఠభూములు, పర్వత ప్రాంతాల్లో అడవుల శాతం ఎలా ఉండాలో జాతీయ అటవీ విధానం-1952 సూచనలు చేసింది. 1988 జాతీయ అటవీ విధానం కూడా తగిన సూచనలిచ్చింది. అడవి జంతువులు, అటవీ ఆధార పరిశ్రమలు, అటవీ ఉత్పత్తి శుద్ధి కేంద్రాలు తదితర వివరాలు తెలుసుకుందాం.**



గ్రూప్స్ ప్రత్యేకం

జాగ్రఫీ

**అడవి జంతువులు**

- అడవి పంది, దుప్పి, కణితి, కొండగొర్రె జంతువులు చిట్టడవుల్లో ప్రధానంగా కనిపిస్తాయి. కాగా గోదావరికి ఉత్తర దిశగా పర్వతారణ్య ప్రదేశాల్లో ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో ఎనుబోతు అనే జంతువు కనిపిస్తుంది. మంచిర్యాల, ములుగు, నిర్మల్, నల్లగొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో పెద్ద పులులు, చిరుత పులులు దర్శనమిస్తాయి.

**తెలంగాణలో అటవీ ఆధారిత ప్రధాన పరిశ్రమలు**

1. సిర్పూర్ పేపర్ మిల్లు -కాగజ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లా
2. భద్రాచలం పేపర్ మిల్లు -సారపాక, ఖమ్మం జిల్లా
3. నోవాపామ్ ఇండియా -పటాన్‌చెరువు, హైదరాబాద్
4. రేయాన్ పరిశ్రమ -కమలాపురం, కరీంనగర్
5. బొమ్మల పరిశ్రమ నిర్మల్ జిల్లాలో కుటీర పరిశ్రమగా అభివృద్ధి
6. బీడీ పరిశ్రమ (కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో కుటీర పరిశ్రమగా అభివృద్ధి.. తెలంగాణ అటవీ ఆధారిత పరిశ్రమల్లో బీడీ పరిశ్రమ అధికంగా ఉంది.

**తెలంగాణ గిరిజన అటవీ ఉత్పత్తి శుద్ధి కేంద్రాలు**

1. సోయా ప్రాసెసింగ్ యూనిట్ -ఉట్నూర్, ఆదిలాబాద్
2. పసుపు తయారీ కేంద్రం - ఏటూరునాగారం, ములుగు
3. జిగురు శుద్ధి కేంద్రం -ములుగు
4. సబ్బుల తయారీ కేంద్రం -నిర్మల్
5. చింతపండు ప్రాసెసింగ్, షాంపూ తయారీ కేంద్రం -కొండనాగుల, నాగర్‌కర్నూలు
6. తేనె శుద్ధి కేంద్రం -కామారెడ్డి

**అటవీ విస్తీర్ణం**

- భారతదేశ అటవీ విస్తీర్ణం 7,01,673 చ.కి.మీ. (21.34%) ఉండగా తెలంగాణ అటవీ విస్తీర్ణం 26,969 చ.కి.మీ ఉంది.
- జాతీయ అటవీ విధానం-1952 ప్రకారం అడవుల శాతం కింది విధంగా ఉండాలి

| | |
|---|---|
| దేశవ్యాప్తంగా | 33 శాతం |
| పర్వతాలు, పీఠభూములు | 60 శాతం |
| మైదానాలు | 20 శాతం |

- **జాతీయ అటవీ విధానం-1988 ప్రకారం..**

| | |
|---|---|
| దేశవ్యాప్తంగా | 33 శాతం |
| పర్వతాలు, పీఠభూములు | 66 శాతం |
| మైదానాలు | 20 శాతం |

**వన్యప్రాణి సంరక్షణ (Wildlife Protection)**

- వన్యప్రాణులను రెండు విధాలుగా సంరక్షిస్తారు.
  1. ఆవాసాంతర రక్షణ
  2. ఆవాసేతర రక్షణ
- ఒక భౌగోళిక ప్రాంతంలో అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న జీవులను అదే సహజ పరిసరాల్లో సంరక్షించడాన్ని ఆవాసాంతర రక్షణ అంటారు. ఈ రక్షణ మూడు రకాలుగా ఉంటుంది. అవి..
  ఎ) వన్య మృగ సంరక్షణ కేంద్రాలు
  బి) జాతీయ పార్కులు
  సి) జీవావరణ కేంద్రాలు

**ఎ) వన్య మృగ సంరక్షణ కేంద్రాలు**

- వన్య మృగ సంరక్షణ చట్టాన్ని 1972లో చేశారు. దీనిని 2006లో సవరించారు. ఈ చట్టం ప్రకారం వన్య మృగ సంరక్షణ కేంద్రాలను గుర్తిస్తారు. ఈ కేంద్రాలకు సరిహద్దులు ఉండవు. ఈ కేంద్రాల్లో అంతరించిపోయే ప్రమాదం ఉన్న జీవ జాతులను సంరక్షిస్తారు. భారతదేశంలో మొదటగా తమిళనాడులోని వేదాంతంగల్ పక్షి సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని 1895లో గుర్తించారు.
- దేశంలో చివరిగా ఏర్పాటు చేసిన వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు 4. అవి..
  1. మేఘమలై (తమిళనాడు)
  2. తీర్థంగల్ (తమిళనాడు)
  3. సక్కర కాట్టై (తమిళనాడు)
  4. ఖోగ్జెన్ గంభా చింగ్ (మణిపూర్)
- పై నాలుగింటిని 2016లో ఏర్పాటు చేశారు. గుజరాత్‌లోని కచ్ ఎడారి ప్రాంతంలో దేశంలోనే అతిపెద్ద వన్యప్రాణి సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కాగా ప్రస్తుతం తెలంగాణలో వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు 9 ఉన్నాయి.

**మొసళ్ల సంరక్షణ కేంద్రాలు**

- ఆదిలాబాద్ జిల్లాలోని లంజమడుగు, సంగారెడ్డి జిల్లాలోని మంజీర (మూగర్ మొసళ్లు), నల్లగొండ జిల్లాలో నాగార్జున సాగర్ వద్ద మొసళ్ల సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**బి) జాతీయ పార్కులు**

- జాతీయ పార్కుల సరిహద్దులను పార్లమెంటు నిర్ణయిస్తుంది. దీంతో జంతువుల ఆవాసాలు కృత్రిమంగా ఏర్పాటు చేస్తారు. పర్యాటకానికి అనుమతి ఉంటుంది. కానీ వేట, కలప సేకరణ నిషేధం. దేశంలో మొట్టమొదటి జాతీయ పార్కును ఉత్తరాఖండ్‌లో 1935లో హేలి పార్కును ఏర్పాటు చేయించారు. ప్రస్తుతం దీన్ని జిమ్ కార్బెట్ జాతీయ పార్కుగా పిలుస్తున్నారు. దేశంలో చివరగా పశ్చిమ బంగాలో 2016లో జల్దపార పార్కును గుర్తించారు. తెలంగాణలో జాతీయ పార్కులు మూడు ఉన్నాయి.
- కాసు బ్రహ్మానందరెడ్డి జాతీయ పార్కును హైదరాబాద్‌లో 1998లో స్థాపించారు. దీని విస్తీర్ణం 1.42 చ.కి.మీ. ఉండగా ఇక్కడ 600 రకాల మొక్కలు పెరుగుతున్నాయి. 140 రకాల పక్షి జాతులున్నాయి.
- మృగవని జాతీయ పార్కును రంగారెడ్డి జిల్లాలోని చిలుకూరులో 1994లో స్థాపించారు. దీని విస్తీర్ణం 3.60 చ.కి.మీ ఉండగా ఇందులో 600 రకాల జాతుల మొక్కలు ఉన్నాయి. కుందేలు, అడవి పిల్లి, రక్త పింజర, అడవిపంది, పైథాన్ వంటి జంతువులున్నాయి.
- రంగారెడ్డి జిల్లాలో 1975లో మహావీర్ హరిణ వనస్థలి పార్కును 14.59 చ.కి.మీ. లలో ఏర్పాటు చేశారు. ఈ పార్కులో ముఖ్యంగా జింకలను సంరక్షిస్తున్నారు. ఇది తెలంగాణలో అతిపెద్ద జాతీయ పార్కు కావడం విశేషం.

**జూలాజికల్ & జింకల పార్కులు**

| | |
|---|---|
| 1. నెహ్రూ జూలాజికల్ పార్కు | హైదరాబాద్ (152.0 హె.) |
| 2. కాకతీయ జూలాజికల్ పార్కు | హనుమకొండ ( 19.2 హె.) |
| 3. జవహర్‌లాల్ నెహ్రూ టూరిస్ట్ కాంప్లెక్స్ | మేడ్చల్ (26.0 హె.) |
| 4. పిల్లలమర్రి జింకల పార్కు | మహబూబ్‌నగర్ (5.8 హె.) |
| 5. కిన్నెరసాని జింకల పార్కు | కొత్తగూడెం (14.5 హె.) |
| 6. ఎల్ఎండీ జింకల పార్కు | కరీంనగర్ (12.5 హె.) |
| 7. జింకల పార్కు | పెద్దపల్లి (కేశోరాం సిమెంట్ కంపెనీ వద్ద) (5.3 హె.) |
| 8. సంఘీ జింకల పార్కు | రంగారెడ్డి |

**తెలంగాణలోని టైగర్ రిజర్వ్‌లు**

**ప్రాజెక్ట్ టైగర్**

- 1973 ఏప్రిల్ 1న ఆపరేషన్ టైగర్ ప్రాజెక్టును ప్రారంభించారు. దేశంలో గల మొత్తం టైగర్ రిజర్వ్‌లు 49 ఉన్నాయి. దేశంలో కర్ణాటక రాష్ట్రంలోని బందీపూర్‌లో మొదటి టైగర్ రిజర్వ్‌ను 1973, ఏప్రిల్ 1న ఏర్పాటు చేయించారు. చివరగా 2016, మార్చి నెలలో అసోంలో ఓరంగ్ అనే టైగర్ రిజర్వ్‌ను స్థాపించారు.
- భారత ప్రభుత్వ స్వదేశ్ దర్శన్ చొరవ కింద మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యావరణ-పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి చేశారు. నల్లమల కొండలు, తూర్పు కనుమలను చుట్టుముట్టే ఈ సర్క్యూట్ నదులు, జలపాతాలు, దేవాలయాలు, సహజ గుహలను పర్యవేక్షిస్తుంది. శ్రీశైలం దేవాలయం మొత్తం ప్యాకేజీని ప్రోత్సహిస్తుంది. స్థానిక సంఘాల ప్రమేయంతో మన్ననూర్, ఫర్హాబాద్, మల్లెలతీర్థం, దోమలపెంటలో పర్యావరణ పర్యాటక ప్రాజెక్టుల ద్వారా వచ్చే ఆదాయాన్ని టైగర్ కన్జర్వేషన్ ఫౌండేషన్‌లో జమ చేస్తారు. వన్యప్రాణులు, ముఖ్యంగా పులుల అభివృద్ధి, సంరక్షణ కోసం వినియోగిస్తారు.
- పులుల మనుగడ, వ్యాప్తిని నిర్ధారించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రం రెండు పులుల రక్షణ కేంద్రాలను కలిగి ఉంది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ నల్లమలకొండ ప్రాంతాల్లో ఉండడంతో పాటు మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలలో మొత్తం 2,611 చ.కి.మీ. విస్తీర్ణంలో విస్తరించి ఉంది. కవ్వాల్ టైగర్ రిజర్వ్ మొత్తం 2,015 చ.కి.మీ. విస్తీర్ణంలో మహారాష్ట్రలోని ఆడోబా అంధేరి టైగర్ రిజర్వ్, ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌కు ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతాలను కలిగి ఉంది. కవ్వాల్ మిగతా రెండు రిజర్వ్‌ల మధ్య పులులు వలస వెళ్లడాన్ని మనం గమనించవచ్చు. 2018లో నిర్వహించిన ఆలిండియా పులుల అంచనా ప్రకారం అమ్రాబాద్‌లో 16, కవ్వాల్‌లో 10 పులులు ఉన్నట్లు తేలింది.

**జాతీయ పులుల సంరక్షణ సంస్థ 2014**

- పులుల జనాభాను తొలిసారి 2006లో లెక్కించారు. అప్పటి నుంచి ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి లెక్కిస్తున్నారు. దేశంలో మొత్తం 2,226 పులులు ఉండగా అత్యధికంగా కర్ణాటకలో 406 పులులు ఉన్నాయి. తెలంగాణలో 26, అమ్రాబాద్ పులుల సంరక్షణ కేంద్రంలో 16, కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లో 10 పులులు ఉన్నాయి.

**ఎక్స్-సిటు పరిరక్షణ**

- అంతరించిపోతున్న జాతుల సంతానోత్పత్తి, సహజ ఆవాసాల్లో వాటి పునరావాసాన్ని సులభతరం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఎక్స్-సిటు కన్జర్వేషన్ పద్ధతులను అవలంబించింది. ఈ ప్రయోజనం కోసం రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్‌లో రెండు జంతు ప్రదర్శనశాలలను ప్రభుత్వం నిర్వహిస్తుంది.
- కృష్ణజింక (యాంటిలోప్ సెర్విక్రా), సంబార్ జింక (రూసా యూనికలర్), చౌసింగ్ జింక (టెట్రాసెరస్ క్వాడ్రీ కార్నిస్), మచ్చల జింకలను సంరక్షించేందుకు ప్రభుత్వం నాలుగు ప్రదేశాల్లో జింకల పార్కులను కూడా ఏర్పాటు చేసింది. అదనంగా రాష్ట్రంలో రెండు ప్రైవేటు జింకల పార్కులు ఉన్నాయి.

**బయోడైవర్సిటీ నిర్వహణ కమిటీలు**

- టీఎస్‌బీబీ బయోలాజికల్ డైవర్సిటీ యాక్ట్, 2002లోని సెక్షన్ 41 ప్రకారం రాష్ట్రంలో బయోడైవర్సిటీ మేనేజ్‌మెంట్ కమిటీలను (బీఎంసీలు) ఏర్పాటు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 540 మండలాల్లో పరిధిలో 13,426 బీఎంసీలు ఉన్నాయి.

**బీఎంసీల ప్రధాన విధులు..**

1. జీవ వైవిధ్య పరిరక్షణను ప్రోత్సహించడం
2. జీవ వైవిధ్యం డాక్యుమెంటేషన్
3. ఆవాసాల పరిరక్షణ
4. భూ జాతులు, సాగులు, పెంపుడు జంతువులు, జంతువుల జాతులు, సూక్ష్మజీవుల పరిరక్షణ
5. ప్రజల జీవ వైవిధ్యం తయారీని సులభతరం చేయడం నమోదు చేయడం

**ఆవాసేతర రక్షణ**

- ఒక భౌగోళిక ప్రాంతంలో అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న జీవులను వాటి సహజసిద్ధ పరిసరాలకు వెలుపల మానవ ప్రమేయంలో సంరక్షించబడటాన్ని ఆవాసేతర రక్షణ అంటారు. బొటానికల్ గార్డెన్లు, జూలాజికల్ పార్కులు ఏర్పాటు చేయడం దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. తెలంగాణలో నెహ్రూ జూలాజికల్ పార్కు హైదరాబాద్‌లో (1963), వన విజ్ఞాన కేంద్రం వరంగల్‌లో (1985) నెలకొని ఉన్నాయి.

**బయోసాట్**

- వన్యప్రాణుల అభయారణ్యాల్లో పరిరక్షణ చర్యలను అమలు చేయడానికి సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం బయోడైవర్సిటీ కన్జర్వేషన్ సొసైటీ ఆఫ్ తెలంగాణను రూ.25.36 కోట్లతో ఏర్పాటు చేసింది. శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ ప్రాజెక్టుకు సంబంధించిన బయోసాట్ ఖాతాలో జమయ్యాయి. అసలు మొత్తానికి వచ్చే వడ్డీని అభయారణ్యాలు, పులుల రిజర్వ్ రక్షణ, నిర్వహణ కోసం వినియోగిస్తారు.

## ప్రాక్టీస్ బిట్స్

1. మహావీర్ హరిణ వనస్థలి పార్కులో సంరక్షిస్తున్న ముఖ్య జంతువు ఏది?
   1. పులి 2. చిరుత
   3. అడవి దున్న 4. జింక
2. రాష్ట్రంలో కాసు బ్రహ్మానందరెడ్డి జాతీయ పార్కు ఎక్కడ కలదు?
   1. మంచిర్యాల 2. సిద్దిపేట
   3. హనుమకొండ 4. హైదరాబాద్
3. దేశంలో మొదటగా సామాజిక అడవుల చట్టం తెచ్చిన సంవత్సరం?
   1. 1952 2. 1962
   3. 1978 4. 1987
4. జాతీయ పులుల సంరక్షణ సంస్థ-2014 ప్రకారం తెలంగాణలో గల పులుల సంఖ్య?
   1. 14 2. 18 3. 22 4. 26
5. జాతీయ పులుల సంరక్షణ సంస్థ-2014 ప్రకారం దేశంలో ఎక్కువ పులులు ఉన్న రాష్ట్రం?
   1. మహారాష్ట్ర 2. మధ్యప్రదేశ్
   3. కర్ణాటక 4. తెలంగాణ
6. అంతర్జాతీయ జీవ వైవిధ్య సంవత్సరంగా ఐక్య రాజ్య సమితి ఏ సంవత్సరాన్ని ప్రకటించింది?
   1. 2010 2. 2011
   3. 2012 4. 2015
7. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా గల ప్రదేశం?
   1. భోపాల్ 2. ఫరీదాబాద్
   3. డెహ్రాడూన్ 4. ఏదీ కాదు
8. వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా గల ప్రదేశం?
   1. భోపాల్ 2. డెహ్రాడూన్
   3. ఫరీదాబాద్ 4. రాంచీ
9. ఏటూరునాగారం అభయారణ్యం ఏ జిల్లాలో ఉంది?
   1. ములుగు 2. ఆదిలాబాద్
   3. సంగారెడ్డి 4. నాగర్‌కర్నూలు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 4 | 3. 3 | 4. 2 |
| 5. 3 | 6. 1 | 7. 3 | 8. 2 |
| 9. 1 | | | |

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఇండియన్ నేవీలో....

**ఇండియన్ నేవీలో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 250
- **పోస్టులు:** జనరల్ సర్వీస్, పైలట్, నేవల్ ఎయిర్ ఆపరేషన్స్ ఆఫీసర్, ఏటీసీ, లాజిస్టిక్స్ తదితరాలు
- **విభాగాలు:** ఎగ్జిక్యూటివ్, ఎడ్యుకేషన్, టెక్నికల్ బ్రాంచ్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 29
- **వెబ్‌సైట్:** www.joinindiannavy.gov.in

### ఇంజినీర్స్ ఇండియాలో...

**ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 17
- **పోస్టులు:** గ్రేడ్-1, 2 జూనియర్ డ్రాఫ్ట్స్‌మ్యాన్
- **అర్హతలు:** ఐటీఐలో డ్రాఫ్ట్స్‌మ్యాన్, సంబంధిత విభాగంలో మూడేండ్ల డిప్లొమా కోర్సు ఉత్తీర్ణత
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 25
- **వెబ్‌సైట్:** https://recruitment.eil.co.in

### ఏఐ ఇంజినీరింగ్‌లో...

**ఏఐ ఇంజినీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్‌లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**


- **మొత్తం ఖాళీలు:** 101
- **పోస్టులు:** గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రెయినీ, రీజినల్ సెక్యూరిటీ ఆఫీసర్, అసిస్టెంట్ సూపర్‌వైజర్ (సెక్యూరిటీ)
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** సెప్టెంబర్ 24
- **వెబ్‌సైట్:** https://aiesl.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# విష్ణుకుండినుల కాలంనాటి తొలి ప్రాకృత శాసనం?



పోటీ పరీక్షల ప్రత్యేకం

తెలంగాణ చరిత్ర బిట్స్

**సెప్టెంబర్ 20 తరువాయి**

23. **విష్ణుకుండినుల కాలంనాటి ఆర్థిక పరిస్థితులకు సంబంధించి సరైనది గుర్తించండి.**
   ఎ. అడవులను సాగులోకి తీసుకువచ్చిన వారికి భూమిశిస్తు నుంచి కొంతకాలం మినహాయింపు ఉండేది.
   బి. వీరిది ప్రధానంగా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ
   సి. భూములను నివర్తనములతో కొలిచారు. ఒక నివర్తనం ఒకటిన్నర ఎకరాలకు సమానం
   డి. మోటుపల్లి, కొండూరు, ఘంటశాల వీరి కాలంలోని ప్రధాన ఓడరేవు కేంద్రాలు
   1) ఎ, బి 2) ఎ, సి
   3) సి, డి 4) పైవన్నీ సరైనవే
24. **విష్ణుకుండినుల కాలంనాటి మత పరిస్థితులకు సంబంధించి సరికానిది గుర్తించండి.**
   1) శ్రీ పర్వత వాసి అయిన సిద్ధ నాగార్జునుడు వజ్రాయానాన్ని ప్రచారం చేశాడు
   2) హిందూ మతంలోని శైవ, వైష్ణవ శాఖలు రాజాదరణ పొందాయి
   3) బౌద్ధ మతాన్ని ఆదరించిన చివరి వంశస్థులు విష్ణుకుండినులు
   4) రాజులు యజ్ఞయాగాలు, క్రతువులకు ప్రాధాన్యం ఇవ్వలేదు
25. **విష్ణుకుండినుల కాలానికి చెందిన ప్రముఖ బౌద్ధ పండితుడు దిగ్నాగుడికి సంబంధించిన సరైన విషయాలను గుర్తించండి.**
   ఎ. ఈయన వజ్రాయాన శాఖను అనుసరించాడు
   బి. భారతీయ తర్కశాస్త్ర పితామహుడు అని పిలవబడ్డాడు
   సి. ఆంధ్రాలోని వేంగి విహారంలో జీవించాడు
   డి. తమిళనాడులోని కంచి ఇతని స్వస్థలం
   1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
   3) ఎ, సి 4) బి, సి, డి
26. **కింది విష్ణుకుండిన రాజులు, వారి బిరుదులను సరిగా జతపరచండి.**
   ఎ. విక్రమేంద్ర వర్మ — 1. త్రికూట మలయాధిపతి
   బి. మొదటి మాధవవర్మ — 2. త్రివరనగర భవన గత సుందరీ హృదయానందన
   సి. రెండో మాధవ వర్మ — 3. అవసిత వివిధ దివ్య
   డి. మూడో మాధవ వర్మ — 4. పరమ మహేశ్వర
   1) ఎ-4, బి-3, సి-2, డి-1
   2) ఎ-2, బి-4, సి-1, డి-3
   3) ఎ-3, బి-4, సి-1, డి-2
   4) ఎ-1, బి-2, సి-3, డి-4
27. **కింది ఏ ప్రాంతాల్లో విష్ణుకుండినులు నిర్మించిన గుహాలయాలు ఉన్నాయి?**
   ఎ. కీసరగుట్ట బి. భైరవకోన
   సి. ఉండవల్లి డి. మొగల్రాజపురం
   1) ఎ, బి 2) బి, సి
   3) సి, డి 4) ఎ, బి, సి, డి
28. **కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
   ఎ. విష్ణుకుండినుల కాలంనాటి చైతన్యపురి శాసనం తెలంగాణలోని తొలి ప్రాకృత శాసనం
   బి. గోవింద వర్మ తుమ్మల గూడెం శాసనం తెలంగాణలో లభ్యమైన తొలి శాసనం
   1) ఎ 2) బి
   3) ఎ, బి 4) పైరెండు కావు
29. **కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
   ఎ. కీసరగుట్టలో ఆచార్య నాగార్జునుడి లోహపు శిల్పం లభించింది
   బి. కుమారిలభట్టు హిందూమతంలో పంచాయతన పూజని ప్రవేశపెట్టాడు
   సి. ప్రాడ్వి వాకులు అంటే న్యాయమూర్తులు
   డి. ప్రారంభంలో విష్ణుకుండినులు వాకాటకులకు సామంతులుగా ఉన్నారు
   1) ఎ, బి 2) బి, సి
   3) సి, డి 4) పైవన్నీ సరైనవే
30. **కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
   ఎ. అలంపూర్ పాశుపత శైవానికి చెందిన పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది
   బి. అలంపూర్‌లోని అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన జోగులాంబ ఆలయం ఉంది
   సి. నవ బ్రహ్మేశ్వర ఆలయాలు ఉత్తర భారతదేశానికి చెందిన శిఖర, నగర శైలిలో నిర్మించబడ్డాయి
   డి. ఇక్కడ నవబ్రహ్మేశ్వరాలయాలను కళ్యాణి చాళుక్యులు నిర్మించారు
   1) ఎ, బి, డి 2) ఎ, సి, డి
   3) ఎ, బి, సి 4) పైవన్నీ సరైనవే
31. **తెలంగాణలోని ఏ ప్రాంతాలను సపాద లక్ష దేశం అని పిలిచారు?**
   1) వరంగల్, మెదక్
   2) నిజామాబాద్, కరీంనగర్
   3) ఖమ్మం, వరంగల్
   4) ఆదిలాబాద్, నిజామాబాద్
32. **అలంపూర్ దేవాలయాలు నిర్మించిన రాజవంశాలకు సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
   ఎ. కళ్యాణి చాళుక్యులు అలంపూర్‌లో నల్లరాయితో ఆలయాలు నిర్మించారు
   బి. బాదామి చాళుక్యులు అలంపూర్‌లో ముఖ్యమైన ఆలయాలు నిర్మించారు
   సి. రాష్ట్ర కూటులు నరసింహ, సూర్యనారాయణ స్వామి ఆలయాలను నిర్మించారు
   డి. పల్లవ రాజు మొదటి నరసింహ వర్మ ద్రవిడ శైలిలో దేవాలయాన్ని నిర్మించారు
   1) ఎ, బి, డి 2) ఎ, సి, డి
   3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే
33. **అలంపూర్‌లో ఉన్న నవబ్రహ్మేశ్వర ఆలయాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.**
   ఎ. బాల బ్రహ్మేశ్వర ఆలయం — 1. మొదట నిర్మించిన ఆలయం
   బి. కుమార బ్రహ్మేశ్వర ఆలయం — 2. మొదటి విక్రమాదిత్యుని రాణి శాసనం
   సి. విశ్వబ్రహ్మేశ్వర ఆలయం — 3. వినయాదిత్యుని శాసనంలో ఉంది
   డి. గరుడ బ్రహ్మేశ్వర ఆలయం — 4. తొమ్మిది ఆలయాల్లో పెద్ద ఆలయం
   1) ఎ-1, బి-2, సి-3, డి-4
   2) ఎ-2, బి-4, సి-3, డి-1
   3) ఎ-3, బి-1, సి-4, డి-2
   4) ఎ-4, బి-3, సి-2, డి-1
34. **వేములవాడ చాళుక్యులకు సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
   ఎ. వేములవాడ చాళుక్యులు తాము చంద్రవంశీయులమని చెప్పుకున్నారు
   బి. వీరి మొదటి రాజధాని పోదన తర్వాత రాజధాని వేములవాడ
   సి. వీరు రాష్ట్ర కూటులకు సభ్యులకు సామంతులుగా వేములవాడను రాజధానిగా చేసుకొని పాలించారు
   డి. వేములవాడ చాళుక్యుల వంశ స్థాపకుడు వినయాదిత్య
   1) ఎ, బి, సి 2) బి, సి, డి
   3) సి, డి 4) పైవన్నీ సరైనవే
35. **వేములవాడలోని రాజరాజేశ్వర ఆలయాన్ని నిర్మించిన రాజులుగా కింది వారిలో ఎవరిని గుర్తించవచ్చు?**
   ఎ. మొదటి నరసింహుడు
   బి. మహామండలేశ్వర రాజాదిత్యుడు
   సి. మూడో అరికేసరి
   డి. రెండో బద్దెగుడు
   1) ఎ, బి 2) ఎ, సి
   3) బి, సి 4) సి, డి
36. **ప్రముఖ జైనకవి పంప గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
   ఎ. పంప భారత అనువాదానికే ఆదిపురాణం అని పేరు
   బి. కన్నడలో మహా భారతాన్ని అనువదించాడు
   సి. రెండో అరికేసరి ఆస్థానంలో జీవించాడు
   డి. రెండో అరికేసరి పంపకవికి ధర్మపురి ప్రాంతాన్ని అగ్రహారంగా ఇచ్చాడు
   1) ఎ, బి, సి 2) బి, సి, డి
   3) ఎ, బి, డి 4) పైవన్నీ సరైనవే
37. **గోన బుద్ధారెడ్డికి సంబంధించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
   ఎ. రంగనాథ రామాయణాన్ని ద్విపద కావ్య శైలిలో రచించాడు
   బి. ఇది సంస్కృతంలో రచించిన తొలి రామాయణం
   సి. కవి కల్పతరు, కవిలోక భోజుడు అని బిరుదులు ఉన్నాయి
   డి. ఇతడు కాకతీయ చక్రవర్తులు రుద్రదేవుడు, గణపతి దేవునికి సామంతుడిగా పాలించాడు
   1) ఎ, బి, డి 2) ఎ, బి, సి
   3) ఎ, సి, డి 4) పైవన్నీ సరైనవే
38. **వేములవాడ చాళుక్య రాజు రెండో అరికేసరి గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
   ఎ. రాష్ట్ర కూటుల యువరాణులు రేవకనిర్మడి, లోకాంబికలను వివాహం చేసుకున్నాడు
   బి. వేములవాడలో నాగేశ్వర ఆలయాన్ని నిర్మించాడు
   1) ఎ 2) బి
   3) ఎ, బి 4) పైరెండూ సరైనవి కావు
39. **కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.**
   ఎ. మూడో కుసుమయోధుడు వేసిన కొరవి శాసనం తెలంగాణలో లభించిన తొలి గద్య శాసనం
   బి. జినవల్లభుడు వేసిన కురిక్యాల శాసనం తెలంగాణలో లభించిన తొలి తెలుగు పద్య శాసనం
   1) ఎ 2) బి
   3) ఎ, బి 4) పైరెండూ కావు
40. **కుందూరు చోళుల గురించి కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
   ఎ. మొదట వీరు కళ్యాణి చాళుక్యులకు సామంతులుగా కుందూరును రాజధానిగా చేసుకొని పాలించారు
   బి. ఎరవ భీముడు రాజధానిని కుందూరు నుంచి నల్లగొండ జిల్లా పానగల్లుకు మార్చాడు
   సి. పానగల్లు శాసనంలో తొలి రాజధాని కుందూరు ప్రస్తావన ఉంది
   డి. పానగల్లులో వీరు ఛాయాసోమేశ్వర, పచ్చల సోమేశ్వర ఆలయాలను నిర్మించారు
   1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
   3) బి, సి, డి 4) పైవన్నీ సరైనవే
41. **జగిత్యాల సమీప ప్రాంతాన్ని పాలించిన పొలవాస రాజ్యం గురించి కింది వాటిలో సరికానిది గుర్తించండి.**
   ఎ. కాకతీయ రాజు గణపతి దేవుడు పొలవాస రాజ్యాన్ని ఆక్రమించాడు
   బి. వీరు మొదట రాష్ట్ర కూటులకు ఆ తర్వాత కళ్యాణి చాళుక్యులకు సామంతులుగా పనిచేశారు
   సి. గోవిందపూర్ శాసనం వీరి వంశావలిని తెలియజేస్తుంది
   డి. పోలాస్ శాసనం ప్రకారం మొదటి మేడ రాజు వీరకమల అనే జైనాలయం, పోలవసేశ్వర అనే శివాలయాన్ని నిర్మించాడు
   1) బి, సి 2) సి, డి
   3) ఎ 4) బి, డి
42. పెద్దపల్లి జిల్లా మంథని సమీపంలోని అడవి సోమనపల్లిలో ఉన్న నాలుగు జైన గుహాలయాలను నిర్మించిన రాజవంశం ఏది?
   1) వేములవాడ చాళుక్యులు
   2) ముదిగొండ చాళుక్యులు
   3) బాదామి చాళుక్యులు
   4) కళ్యాణి చాళుక్యులు
43. **కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
   ఎ. క్రీడాభిరామం తెలుగులో రచించిన తొలి నాటకం
   బి. గోవింద మంచన శర్మ, టిట్టిభశెట్టి అనే ఇద్దరు మిత్రులు క్రీడాభిరామంలో ముఖ్య పాత్రధారులు
   సి. రావిపాట త్రిపురాంతకుడు సంస్కృతంలో రాసిన ప్రేమాభినాటకానికి తెలుగు అనువాదం క్రీడాభిరామం
   డి. వినుకొండ వల్లభమాత్యుడు రాసిన క్రీడాభిరామం ఓరుగల్లును ఆంధ్రనగరిగా కీర్తిస్తుంది
   1) ఎ, బి, సి 2) బి, సి, డి
   3) ఎ, సి, డి 4) పైవన్నీ సరైనవే
44. **కింది ప్రముఖ గ్రంథాలు, వాటి రచయితలను జతపరచండి.**
   ఎ. పురుషార్థసారం — 1. కాసే సర్వప్ప
   బి. సిద్ధేశ్వర చరిత్ర — 2. ఏకామ్రనాథుడు
   సి. ప్రతాపరుద్ర చరిత్ర — 3. పాల్కురికి సోమనాథుడు
   డి. పండితారాధ్యచరిత్ర — 4. శివదేవయ్య
   1) ఎ-1, బి-2, సి-3, డి-4
   2) ఎ-4, బి-1, సి-2, డి-3
   3) ఎ-3, బి-2, సి-1, డి-4
   4) ఎ-4, బి-3, సి-2, డి-1

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 23.4 | 24.4 | 25.4 | 26.1 |
| 27.4 | 28.3 | 29.1 | 30.3 |
| 31.2 | 32.4 | 33.3 | 34.2 |
| 35.1 | 36.2 | 37.3 | 38.3 |
| 39.3 | 40.4 | 41.3 | 42.1 |
| 43.4 | 44.2 | | |



డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్